**నేటి కందం- నేటికి అందం**

నందనముగ కుందనముగ
చందనముగ తెలుగు వెలుగ సాహిత్యములో
సుందరముగ కృషి చేసిన
అందెశ్రీ యాత్మశాంతి కభవుని గొలుతున్ !!

(18-7-1961
10-11-2025)



-రాధశ్రీ
సెల్:9494481210


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com  ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433  E-mail:netinijam93@gmail.com

**చురక**

వాయు కాలుష్యం
వనికించే నేడు ఢిల్లీ
చెదల్లాగ రోజూ తినే
శరీరాల లోనికెళ్లి.
సర్కారు నియంత్రించ
చర్యలన్నీ నిస్తేజం
అయితే కావా రోగాలన్నీ
ఆవరించి ఉత్తేజం



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ మంగళవారం 11-11-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:74 పేజీలు:6 వెల: రూ.1/-

## అందె శ్రీ మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, నవంబర్ 10: ప్రముఖ కవి, వాగ్గేయకారుడు అందె శ్రీ మృతిపట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేనిలోటు అని అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం సంతాప సందేశాన్ని విడుదల చేసింది. అందె శ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయని ప్రధాని తన సందేశంలో కొనియాడారు.

'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకంచేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి.

అందె శ్రీ తన సామాజిక స్పృహను సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయమని ప్రధాని కొనియాడారు. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. చివరగా 'ఓం శాంతి' అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.


# ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూత

హైదరాబాద్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశువు కవిత్వ చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.



## అందెశ్రీ మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ మంత్రుల సంతాపం

హైదరాబాద్, నవంబర్ 10: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు.



### అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

### అందెశ్రీ మృతికి భట్టి విక్రమార్క సంతాపం

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త: మంత్రి తుమ్మల

ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### అందెశ్రీ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తనకు అత్యంత ఆప్తుడని.. ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిసున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

### అందెశ్రీ తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం: మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

### అందెశ్రీ మృతి సాహిత్య ప్రపంచానికి తీరని లోటు: మంత్రి కొండా సురేఖ

ప్రముఖ రచయిత అందెశ్రీ అకాల మృతిపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణకు... రాష్ట్ర సాహిత్య ప్రపంచానికి తీరని లోటని అభిప్రాయపడ్డారు.

ఆయన రాసిన జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని తెలంగాణ ఉద్యమ భావోద్వేగాన్ని సజీవంగా ఉంచిందని వ్యాఖ్యానించారు. అందెశ్రీ ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీది కీలక పాత్ర:మంత్రి వాకిటి శ్రీహరి

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని తెలిపారు. అందెశ్రీ పాటతో తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెబుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించ డంలో ఆయన పాత్ర కీలకమైనదని ఉద్ఘాటించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి వాకిటి శ్రీహరి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు: జితేందర్ రెడ్డి

ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్

న్యూ డిల్లీ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ ప్రక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

## అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించాయి: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 10: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాలపై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

ఇవాళ(సోమవారం) అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియా తో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తుచేసుకున్నారు. 'మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారని తెలిపారు కిషఅందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకో లేకపోతున్నారని చెప్పుకొచ్చారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారని వివరించారు. దురదృష్టవశాత్తూ ఆ పుస్తకం పూర్తి కాకుండానే వారు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంటే అందెశ్రీకి ఎంతో అభిమానం ఉందని తెలిపారు. చాలా పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆయన వచ్చారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, ప్రజల హృదయాలను గెలుచుకున్నారని కొనియాడారు. సమాజంలో మార్పు రావాలని, ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రతి క్షణం అందెశ్రీ ఆలోచించేవారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాజీపడేదే లేదు

### -హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్
### -మహిళా భద్రతా విభాగం పనితీరుపై సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 10:మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో రాజీపడేదే లేదని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఐపీఎస్ స్పష్టం చేశారు. మహిళల భద్రత, రక్షణ అనేది సామాజిక బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఐసీసీసీ ఆడిటోరియంలో సోమవారం మహిళా భద్రత విభాగం పనితీరుపై సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ విభాగంలోని మహిళా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులపై ఆరా తీశారు. షీటీమ్స్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, జువైనల్, తదితర విభాగాల పోలీస్ అధికారులతో మాట్లాడి.. వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా భద్రత విషయంలో వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు.

మహిళలు బాధతో పోలీస్ స్టేషన్లకు వస్తారని, వారితో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. అన్యాయం జరిగిందని వచ్చే బాధిత మహిళకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించాలన్నారు. కేవలం కేసులు నమోదు చేసి వదిలేయొద్దని, సమగ్రంగా దర్యాప్తు చేయాలన్నారు. పోక్సో, అత్యాచార కేసుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, స్వీయరక్షణ విషయాలు నేర్పాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ అప్పుడే కాకుండా మిగతా సమయాల్లోనూ వీధి బాలలు, వెట్టిచాకిరి, పరిశ్రమల్లో మగ్గుతున్న బాలకార్మికులను రక్షించాలని ఆదేశించారు. ఆడపిల్లల జోలికి వస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నిందితులపై హిస్టరీ షీట్స్ తెరుస్తామని హెచ్చరించారు. వారికి పాస్‌పోర్ట్ మంజూరు కాదని, ప్రభుత్వ ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు సీపీ(క్రైమ్స్) శ్రీనివాస్, డీసీపీ(మహిళా భద్రత) లావణ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో పేలుడు..
## ఒకరు మృతి, పలువురికి గాయాలు





## రైతు సమస్యలపై 13న చలో కలెక్టరేట్ : న్యూడెమోక్రసీ



కారేపల్లి, నవంబర్ 10 : తుఫాన్‌తో పంట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై.ప్రకాశ్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం పేరుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తుఫాన్ పత్తి, మొక్కజన్న, వరికి తీరని నష్టం కల్గించిందన్నారు. పత్తి పంట పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్నారు. పంటలకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితిలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.

కొద్ది పంట దిగుబడి తడిపోయి రంగు మారిందన్నారు. దెబ్బతిన్న పంట కొనుగోలుకు కొర్రీలు పెడుతున్నారని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు.

ఈ పరిస్థితిలో ప్రభుత్వం వెంటనే సర్వే చేసి రైతులకు పరిహారం అందించాలని కోరారు. పంటలకు బీమా సౌకర్యం కల్పించి ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడాలన్నారు. రైతాంగ సమస్యలపై ఈ నెల 13న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దీనిని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా నాయకుడు కంచర్ల శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు అలెం గురవయ్య, చంద్రయ్య, సుగుణ, వై. జానకి, సత్యనారాయణ, చంద్రక్క, గురువమ్మ, కోరం గురవయ్య, రాంబాబు పాల్గొన్నారు.

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌కు సుప్రీంకోర్టు చివాట్లు

### -మీడియాలో ప్రచారం కోసం పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆగ్రహం

న్యూ డిల్లీ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌కు సుప్రీంకోర్టు చివాట్లు పెట్టింది. మీడియాలో ప్రచారం కోసం పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.ఏపీలోని మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో నిర్వహించాలని ఇటీవల చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కాకుండా జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం సోమవారం నాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. దీనిపై ఏపీ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. కేవలం మీడియాలో ప్రచారం కోసమే తరచూ పిటిషన్లు దాఖలు చేస్తున్నారని మండిపడింది.

న్యూఢిల్లీ, నవంబర్ 10:దేశ రాజధాని ఢిల్లీలో బాంబు మోత మోగింది. ఎర్రకోట సమీపంలోని కారులో పేలుడు సంభవించింది. పలు వాహనాలకు మంటలు వ్యాపించాయి. ఒక వ్యక్తి మరణించగా కొందరు వ్యక్తులు గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. సోమవారం సాయంత్రం 6.45 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 సమీపంలో పార్క్ చేసిన కారులో పేలుడు సంభవించింది. ఐదుకుపైగా వాహనాలు మంటల్లో చిక్కుకుని కాలిపోయాయి. సమీపంలోని షాపులు కూడా ధ్వంసమయ్యాయి. ఒక వ్యక్తి మరణించినట్లు సమాచారం. గాయపడగా వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపుచేశారు. ఫోరెన్సిక్ నిపుణులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పేలుడుకు కారణాన్ని తెలుసుకొనేందుకు ఆధారాలు సేకరిస్తున్నారు.

మరోవైపు ఉగ్రవాద దాడుల కుట్ర నేపథ్యంలో పలు రాష్ట్రాల్లో కొందరిని పోలీసులు అరెస్ట్ చేశారు. భారీస్థాయిలో పేలుడు పదార్థాలు, తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తరుణంలో ఢిల్లీలో పేలుడు జరుగడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో హైఅలెర్ట్ ప్రకటించారు. ఈ పేలుడుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర గీత అక్షర శిల్పి అందె శ్రీ

## (10 నవంబర్ "తెలంగాణ రాష్ట్ర గీత రచయిత కని అందె శ్రీ అమరత్వం పొందిన సందర్భంగా అక్షర నివాళి)

18 జూలై 1961 రోజు వరంగల్ జిల్లా మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో జన్మించిన అందె ఎల్లయ్య, ఆశు కవిగా ఖ్యాతి గడిస్తున్న వేళ అందె శ్రీ అనే పేరుతో ముద్దుగా పిలుచుకుంటున్నది. మన తెలంగాణ. అనాథగా పెరుగుతూ, గొడ్ల కాపరిగా శ్రమించిన అందె శ్రీ సాంప్రదాయ చదువులు చదువుకోక పోయినా అనంతర కాలనీలో అనూహ్యంగా కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందే స్థాయికి ఎదగడం ఆశ్చర్యకరం, అభినందనీయం. అక్షరం ముక్క రాని ప్రకృతి కవి, బడి మొహం ఎరుగని రాష్ట్ర గీత ప్రదాత మన అందె శ్రీ. ఆయన ఆశువుగా పాడిన కవితలు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచాయి. తాపీ పని కోసం నిజామాబాద్ వెళ్లినపుడు, అక్కడి శృంగేరీ మఠానికి చెందిన శంకర్ మహరాజ్ స్వామి చొరవతో కవిగా కొత్త అవతారం ఎత్తి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. పల్లె జనుల నాలుకల మీద సర్వసాధారణ పేరుగా మారిపోయారు. నారాయణ మూర్తి ఉద్యమ సినిమాల్లో పాటలు అందించిన అందె శ్రీ తెలంగాణ బతుకు వెతలు, కమనీయ ప్రకృతి పదనిసల కూర్పులతో పలు ప్రఖ్యాత కవితలు రాశారు. అశు కవిత్వంలో దిట్ట అయిన అందె శ్రీ గంగ సినిమాకు గాను నంది పురస్కారం అందుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర గీత అక్షర శిల్పి:

"జయ జయహే తెలంగాణ, జననీ జయ కేతనం" అంటూ ఆయన రాసిన పాట తెలంగాణ రాష్ట్ర గీతంగా నిత్యం విద్యాలయాల్లో భక్తి పూర్వకంగా పాడుకోవడం జరుగుతోంది. బతుకమ్మ సినిమాకు సంభాషణలు, పలు సినిమాల్లో కూడా పాటల రచయితగా సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. "మాయమై పోతున్నడమ్మో మనిషన్నవాడు" అంటూ మానవీయత లేని సమాజాన్ని జాగృత పరచడం, "కొమ్మ చెక్కితే బొమ్మరా" అంటూ వచన కవిత్వం రాసినా అందె శ్రీకే ఆ ఘనత దక్కుతుంది. పెల్లె తల్లి ఒడిలో ఎదిగిన తన అనుభవాన్ని "పల్లె నీకు వందనమమ్మో" అంటూ ఊరును కీర్తించిన తీరు మనసులకు హత్తుకుంటుంది.

అందె శ్రీని వరించిన పురస్కారాలు:

2014లో తెలంగాణ ప్రభుత్వం ఆయన ప్రతిభను గుర్తించి పద్మశ్రీ అవార్డుకు ప్రతిపాదించడం జరిగింది. ఆయన రాసిన కవిత్వం పలు విశ్వవిద్యాలయాల పాఠ్యాంశాల్లో చేర్చబడ్డాయి. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేటు, వంశీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నుంచి దాశరథి సాహితీ పురస్కారం, డాక్టర్ రావూరి భరద్వాజ్ సాహితీ పురస్కారం, నంది పురస్కారం, సుద్దాల హన్మంతు - జానకమ్మ జాతీయ పురస్కారం, దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్ నాయక్ పురస్కారం లాంటి అనేక పురస్కారాలు ఆయన ఒడిని చేరి పులకించిపోయాయి. 10 నవంబరు 2025న తీవ్ర అస్వస్థతతో హైదరాబాద్ నగరంలో గాంధీ ఆసుపత్రికి చేరి చికిత్స పొందుతూ, దురదృష్టవశాత్తూగా తుది శ్వాస విడిచారు.

ప్రకృతి మాతే ఆయన ఏకైక గురువు:

ఆయన జీవితం స్ఫూర్తిదాయకం, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అగ్రశ్రేణి కవి. ప్రకృతి మాతో ఆయన గురువు. గొడ్డుగోదలే ఆయన కవితా వస్తువులు. తెలంగాణ ఆత్మను ఆవిష్కరించే సహజ ఆశు కవి అందె శ్రీ. ఏ నాడు బడి దారి పట్టకపోయినా, అక్షరం ముక్క రాకపోయినా, తెలంగాణ సాహిత్యానికి చుక్కానిగా, పల్లె పాటల చిరునామాగా నిలిచిన అందె శ్రీ ముక్కోటి తెలంగాణ హృదయాంతరంగాలో శాశ్వత స్థానం పొందారు. పశుసంపద కాపరి నుంచి డాక్టరేట్ వరకు, నిరక్షరాస్యుడి నుంచి రాష్ట్ర గీత రూపశిల్పి వరకు అందె శ్రీ ప్రస్థానం అద్భుతం, అనన్యసామాన్యం. తెలంగాణ తల్లి కంట నీరు ఏరులై పారుతున్న వేళ అందె శ్రీకి ఇవే మా అక్షర నివాళులు.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# భారతీయ రైల్వేల తదుపరి తరానికి పునాది వేస్తోన్న వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు: ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 10:భారతదేశ ఆధునిక రైలు మౌలిక సదుపాయాల విస్తరణలో మరో ముందడుగు పడింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధానమంత్రి ప్రముఖులందరికీ స్వాగతం పలికారు. విశ్వనాథుని పవిత్ర నగరమైన వారణాసి స్థానిక కుటుంబాలందరికీ గౌరవ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల దేవ్ దీపావళి సందర్భంగా జరిగిన అసాధారణ వేడుకలను ఆయన గుర్తు చేశారు. ఈ రోజు కూడా ఒక శుభ సందర్భమని పేర్కొన్న ఆయన.. ఈ అభివృద్ధి పండుగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలోనూ ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదక శక్తి ధృడమైన మౌలిక సదుపాయాలేనని ప్రధానమంత్రి అన్నారు. గణనీయమైన ప్రగతి, అభివృద్ధిని సాధించిన ప్రతి దేశంలోనూ మౌలిక సదుపాయాల అభివృద్ధి అనేది కీలక పాత్ర పోషించిందని ప్రధానంగా చెప్పారు. భారత్ కూడా ఈ మార్గంలో వేగంగా అడుగులు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇవాళ దేశంలోని వివిధ ప్రాంతాలలో కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. బనారస్?ఖజురహో వందే భారత్‌తో పాటు ఫిరోజ్‌పూర్‌ఢిల్లీ వందే భారత్, లక్నోసహారన్‌పూర్ వందే భారత్, ఎర్నాకులం-బెంగళూరు వందే భారత్‌లను ఆయన ప్రారంభిం చారు. ఈ నాలుగు కొత్త రైళ్లతో దేశంలో నడుస్తున్న మొత్తం వందే భారత్ రైళ్ల సంఖ్య ఇప్పుడు 160కి పైగా చేరుకుంది. ఈ రైళ్ల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని వారణాసి ప్రజలకు, దేశ ప్రజలందరికీ ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

"వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు భారతీయ రైల్వేల తదుపరి తరానికి పునాది వేస్తున్నాయి" అని వ్యాఖ్యానించిన ప్రధానమంత్రి.. ఇది భారతీయ రైల్వేను పూర్తిగా మార్చేసే సమగ్ర చర్య అని ఉద్ఘాటించారు. వందే భారత్ అనేది భారతీయుల కోసం భారతీయులు తయారు చేసిన భారతీయ రైలని అన్నారు. ఇది ప్రతి భారతీయుడిని గర్వంతో నింపుతుందని ఆయన అభివర్ణించారు. వందే భారత్‌ను చూసి విదేశీ ప్రయాణికులు కూడా ఆశ్చర్యపోతున్నారని అన్నారు. వికసిత్ భారత్ కోసం దేశ వనరులను మెరుగుపరిచేందుకు ఒక మిషన్ ప్రారంభమైందని, ఈ ప్రయాణంలో ఈ రైళ్లు కీలక ఘట్టాలుగా నిలవబోతున్నాయని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

భారతదేశంలో తీర్థయాత్రలు శతాబ్దాలుగా జాతీయ చైతన్యానికి మాధ్యమంగా ఉన్నాయన్న ప్రధాని.. ఈ ప్రయాణాలు కేవలం దైవ దర్శనాలకు మాత్రమే కాదని, భారతదేశ ఆత్మతో అనుసంధానమయ్యే పవిత్ర సంప్రదాయాలని ప్రధానంగా ప్రస్తావించారు. ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్రలను దేశ వారసత్వంలోని ఆధ్యాత్మిక కేంద్రాలని అన్నారు. "ఈ పవిత్ర స్థలాలు ఇప్పుడు వందే భారత్ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానమౌతున్నాయి. ఇది భారత సంస్కృతి, విశ్వాసం, అభివృద్ధి ప్రయాణం కలయికను సూచిస్తోంది. వారసత్వ నగరాలను జాతీయ ప్రగతికి చిహ్నాలుగా మార్చడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.

భారతదేశంలో తరచుగా విస్మరణకు గురయ్యే తీర్థయాత్రల ఆర్థిక కోణాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. గత 11 సంవత్సరాలలో ఉత్తరప్రదేశ్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తీర్థయాత్రలను మరో స్థాయికి తీసుకెళ్లాయని అన్నారు. గత ఒక్క సంవత్సరంలోనే 11 కోట్ల మంది భక్తులు కాశీ విశ్వనాథుని దర్శనం కోసం వారణాసిని సందర్శించారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం పూర్తైనప్పటి నుంచి 6 కోట్ల మందికి పైగా ప్రజలు శ్రీ రాముని మందిరాన్ని సందర్శించారు. ఈ యాత్రికులు ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు వేల కోట్ల రూపాయలను అందించారని మోదీ తెలిపారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లు, వ్యాపారులు, రవాణా సంస్థలు, స్థానిక కళాకారులు, పడవ నడిపేవారికి నిరంతర ఆదాయ అవకాశాలను కల్పించిందని అన్నారు. ఫలితంగా వారణాసిలో వందలాది మంది యువత ఇప్పుడు రవాణా సేవల నుంచి మొదలుకొని బనారసి చీరల వ్యాపారాల వరకు కొత్త వ్యాపారాలను ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు ఉత్తరప్రదేశ్‌తో పాటు వారణాసిలో శ్రేయస్సుకు ద్వారాలు తెరిచాయని అన్నారు.

అభివృద్ధి చెందిన వారణాసి ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశం అనే మంత్రాన్ని సాకారం చేసేందుకు నగరంలో నిరంతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతోందని ప్రధానమంత్రి తెలిపారు. వారణాసిలో నాణ్యమైన ఆసుపత్రుల ఏర్పాటు- విస్తరణ- గుణాత్మక మెరుగుదల, మెరుగైన రహదారులు, గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్‌లు, ఇంటర్నెట్ అనుసంధానత విషయంతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. రోప్‌వే ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని.. గంజారి, సిగ్రా స్టేడియాల వంటి క్రీడా మౌలిక సదుపాయాలు కూడా ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. వారణాసిని సందర్శించడం, ఇక్కడ గడపటం, ఇక్కడి అనుభూతిని పొందడం అనేది అందరికీ ఒక ప్రత్యేకమైన మంచి అనుభవంగా మార్చడమే లక్ష్యమని ప్రధాని ఉద్ఘాటించారు.

ప్రభుత్వం వారణాసిలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచేందుకు నిరంతరం కృషి చేస్తోందన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ.. 10-11 సంవత్సరాల క్రితం నాటి పరిస్థితిని గుర్తు చేశారు. తీవ్ర ఆరోగ్య సమస్యల కోసం బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బీహెచ్‌యూ) మాత్రమే ఏకైక మార్గంగా ఉండేదని.. అధిక సంఖ్యలో రోగుల కారణంగా రాత్రంతా వేచి ఉన్నా చాలా మంది చికిత్స పొందలేక పోయేవారని ఆయన అన్నారు. క్యాన్సర్ వంటి వ్యాధుల విషయంలో చికిత్స కోసం ప్రజలు భూములు, పొలాలను అమ్మి ముంబయి వెళ్లాల్సి వచ్చేదని వివరించారు. తమ ప్రభుత్వం ఈ సమస్యను తగ్గించేందుకు కృషి చేసిందన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం మహామన క్యాన్సర్ ఆసుపత్రి, కంటికి సంబంధించి శంకర్ నేత్రాలయ, బీహెచ్‌యూ వద్ద అధునాతన ట్రామా కేంద్రం సెంటెనరీ ఆస్పత్రి, పాండేపూర్‌లోని డివిజనల్ ఆస్పత్రి వంటి సంస్థలు వారణాసి, పూర్వాంచల్, ఇరుగు పొరుగు రాష్ట్రాలకు వరంగా మారాయని తెలిపారు. ఈ ఆస్పత్రులలో ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల కారణంగా లక్షలాది మంది పేద వ్యాధిగ్రస్థులు కోట్ల రూపాయలను ఆదా చేసుకుంటున్నారన్నారు. ఇది ప్రజలకు ఉన్న ఆందోళనను తగ్గించడమే కాకుండా వారణాసి మొత్తం ప్రాంతానికి ఆరోగ్య రాజధానిగా గుర్తింపు పొందేందుకు దారితీసిందని వ్యాఖ్యానించారు.

వారణాసి అభివృద్ధి విషయంలో ఉత్తేజాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్న ఆయన.. తద్వారా నగర శ్రేయస్సు వేగంగా పెరుగుతూ ఉంటుందని పేర్కొన్నారు. కాశీ విశ్వనాథుని పవిత్ర నగరమైన వారణాసిలో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే ప్రతి సందర్శకుడు ఒక ప్రత్యేకమైన శక్తి, ఉత్సాహం, ఆనందాన్ని పొందాలనే ఆలోచన ఉందని మోదీ అన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. వందే భారత్ రైళ్ల ప్రారంభోత్సవ సమయంలో విద్యార్థుల మధ్య పోటీలు ఏర్పాటు చేసే పద్ధతిని ప్రవేశపెట్టినందుకు రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌ను ఆయన ప్రశంసించారు. వికసిత్ భారత్, వికసిత్ కాశీ, సురక్షిత్ భారత్ వంటి వివిధ ఇతివృత్తాల ఆధారంగా పోటీలో వచ్చిన చిత్రాలు, కవితలకు సంబంధించి ఆయన పిల్లలను మెచ్చుకున్నారు. పోటీల పాల్గొన్న వారికి అందించిన మద్దతు, మార్గదర్శకత్వం, ప్రోత్సాహానికి గాను ప్రధాని.. వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు సాహిత్య పోటీలు నిర్వహించి, దీనిలో గెలిచిన 8-10 మందిని దేశవ్యాప్తంగా ఇతర పోటీల కోసం తీసుకెళ్లాలని ఆయన ప్రతిపాదించారు. ఇంత ప్రతిభావంతులైన పిల్లలు ఉన్న వారణాసి నుంచి పార్లమెంటు సభ్యుడిగా ఉన్నందుకు గర్వంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కేరళ గవర్నర్ శ్రీ రాజేంద్ర అర్లేకర్.. కేంద్ర మంత్రులు శ్రీ సురేష్ గోపి, శ్రీ జార్జ్ కురియన్, శ్రీ రవ్‌నీత్ సింగ్ బిట్టు.. ఇతర ప్రముఖులు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

4 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించటం అనేది ప్రజలకు ప్రపంచ స్థాయి రైల్వే సేవల ద్వారా సులభమైన, వేగవంతమైన, మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలనే ప్రధానమంత్రి లక్ష్యాన్ని సాకారం చేయడంలో మరో కీలక ముందడుగుగా ఉంటుంది. ఈ కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల బనారస్-ఖజురహో, లక్నో- సహారన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకులం-బెంగళూరు మార్గాల్లో నడుస్తాయి. ప్రధాన గమ్యస్థానాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా ఈ రైళ్లు ప్రాంతీయ రవాణాను పెంచుతాయి- పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయి.. దేశవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇస్తాయి. బనారస్-ఖజురహో మార్గంలో వందే భారత్ రైలు ప్రత్యక్ష అనుసంధానతను ఇస్తుంది. ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే దాదాపు 2 గంటల 40 నిమిషాల సమయాన్ని ఇది ఆదా చేస్తుంది. బనారస్-ఖజురహో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దేశంలోని అత్యంత పూజ్యనీయమైన మత, సాంస్కృతిక కేంద్రాలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్, ఖజురహోలను కలుపుతుంది. ఈ అనుసంధానత మత, సాంస్కృతిక పర్యాటకాన్ని బలోపేతం చేస్తుంది. దీనితో పాటు తీర్థయాత్రికులు, ప్రయాణికులకు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ఆధునిక ప్రయాణాన్ని అందిస్తుంది.

లక్నో-సహారన్‌పూర్ వందే భారత్ రైలు.. ప్రయాణాన్ని సుమారు 7 గంటల 45 నిమిషాలలో పూర్తి చేస్తుంది. ఇది ఇతర రైళ్లతో పోల్చితే దాదాపు 1 గంట ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది. లక్నో-సహారన్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. లక్నో, సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నూర్, సహారన్‌పూర్ ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుంది. అంతేకాకుండా రూర్కీ మీదుగా హరిద్వార్ పవిత్ర నగరానికి కూడా మెరుగైన అనుసంధానతను అందిస్తుంది. మధ్య, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో సౌకర్యవంతమైన, వేగవంతమైన ఇంటర్‌సిటీ ప్రయాణాన్ని అందించటం ద్వారా ఇది.. అనుసంధానత, ప్రాంతీయ అభివృద్ధిని మెరుగుపంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

ఫిరోజ్‌పూర్-ఢిల్లీ మార్గంలో నడవనున్న వందే భారత్.. ఈ మార్గంలో అత్యంత వేగవంతమైన రైలుగా ఉంటుంది. ఇది ప్రయాణాన్ని కేవలం 6 గంటల 40 నిమిషాలలో పూర్తి చేస్తుంది. ఫిరోజ్‌పూర్?ఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జాతీయ రాజధానిని పంజాబ్‌లోని ఫిరోజపూర్, బఠిండా, పాటియాల వంటి ముఖ్య నగరాలను కలుపుతూ ఆయ ప్రాంతాల మధ్య అనుసంధానతను బలోపేతం చేస్తుంది. ఈ రైలు వాణిజ్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలను పెంచటంతో పాటు సరిహద్దు ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని, జాతీయ మార్కెట్‌లతో మరింత ఏకీకరణను ప్రోత్సహిస్తుందన్న అంచనా ఉంది.

దక్షిణ భారతదేశంలో ఎర్నాకులం-బెంగళూరు వందే భారత్ రైలు ప్రయాణ సమయాన్ని 2 గంటలకు పైగా తగ్గిస్తుంది. ఇది ప్రయాణాన్ని కేవలం 8 గంటల 40 నిమిషాలలో పూర్తి చేస్తుంది. ఎర్నాకులం-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రధాన ఐటీ, వాణిజ్య కేంద్రాలను అనుసంధానిస్తుంది. నిపుణులు, విద్యార్థులు, పర్యాటకులకు మరింత సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ రైలు కేరళ, తమిళనాడు, కర్ణాటక మధ్య ఆర్థిక కార్యకలాపాలు, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది. దీనితో పాటు ఇది ప్రాంతీయ వృద్ధి, సహకారాన్ని మెరుగుపరుస్తుంది.

# త్వరగా పరిష్కరించాలి

## -వైద్య పరీక్షలు చేయించుకున్న ఇన్చార్జి పీఓ



ఉట్నూర్, నవంబర్ 10: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదిలాబాద్ జిల్లా ఉట్నూరు సమగ్ర గిరిజన అదిలాబాద్ జిల్లాఅభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ- ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాంగణంలో అదనపు వైద్యశాఖ అధికారి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం సందర్శించి ఔషధాలను పరికరాలను పరిశీలించి పరీక్షలు చేయించుకున్నారు. ప్రజావాణికి వచ్చే ప్రజలందరికీ పరీక్షలు చేయించాలని సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆయా కార్యక్రమంలో ఏజెన్సీ అదనపు వైద్యాధికారి కుడిమెత మనోహర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ జాదవ్, ఐటీడీఏ తానాజీ జాదవ్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, నీటిపారుదల, సాంకేతిక విద్య, ఇంధనం, పట్టణాభివృద్ధి, క్రీడలు నైపుణ్యాభివృద్ధి

న్యూఢిల్లీ, నవంబర్ 10:నవంబర్ 9న మధ్యాహ్నం 12:30 గంటలకు డెహ్రాడూన్‌లో ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడి 25 సంవత్సరాలు (రజత మహోత్సవం) పూర్తైన సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా స్మారక తపాలా బిళ్లను కూడా విడుదల చేసి, సభను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించనున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రూ.8140 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వీటిలో రూ.930 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు.. రూ.7210 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ఉన్నాయి. వీటిలో తాగునీరు, నీటిపారుదల, సాంకేతిక విద్య, ఇంధనం, పట్టణాభివృద్ధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలు ఉన్నాయి.

అలాగే పీఎం ఫసల్ బీమా యోజన కింద 28,000 మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.62 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రధానమంత్రి జమ చేయనున్నారు.

ప్రధానమంత్రి ప్రారంభించనున్న ప్రాజెక్టుల్లో అమృత్ పథకం కింద 23 మండలాలకు సంబంధించిన డెహ్రాడూన్ నీటి సరఫరా ప్రాజెక్టు, పిథోరాగఢ్ జిల్లాలోని విద్యుత్ సబ్‌స్టేషన్, ప్రభుత్వ భవనాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు, నైనిటాల్‌లోని హల్ద్వానీ స్టేడియంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ గ్రౌండ్ మొదలైనవి ఉన్నాయి.

రెండు కీలక హైడ్రో రంగ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. వాటిలో ఒకటి "సోంగ్ డ్యామ్ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు". ఇది డెహ్రాడూన్ నగరానికి రోజుకు 150 మిలియన్ లీటర్ల తాగునీటిని సరఫరా చేయనుంది. రెండోది "జమరానీ డ్యామ్ బహుళార్థసాధక ప్రాజెక్టు". నైనిటాల్ జిల్లాలో అమలు కానున్న ఈ ప్రాజెక్టు తాగునీటి సరఫరాతో పాటు నీటిపారుదల, విద్యుత్ ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది. వీటితోపాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు, చంపావత్‌లో మహిళల క్రీడా కళాశాల స్థాపన, నైనిటాల్‌లో ఆధునిక డైరీ ప్లాంట్ వంటి ఇతర ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ శంకుస్థాపన చేయనున్నారు.

ఆత్మీయం
ఎస్.తిర్మల్ స్వీయ వచన సంపుటి
మట్టి పువ్వు పుస్తకావిష్కరణ సభ
తేది : 16-11-2025 ఆదివారం సా॥ 5-00 గం॥లకు
వేదిక : జిల్లా పరిషత్ మీటింగ్ హాల్,
అంబేద్కర్ బొమ్మ సెంటర్, ఖమ్మం..
ఆహ్వానం : సి.హెచ్. ఆంజనేయులు, రచయిత
అధ్యక్షత : సయ్యద్ హనీఫ్, ప్రముఖ కథకుడు, కవి
పుస్తకావిష్కరణ :
ప్రొ॥ జయధీర్ తిరుమలరావు, ప్రఖ్యాత సాహిత్యవేత్త
ముఖ్య అతిథులు :
శ్రీ జూలూరి గౌరీశంకర్, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు
శ్రీ జీవన్ గారు, ప్రముఖ రచయిత, సమీక్షకులు
శ్రీ మువ్వా శ్రీనివాసరావు, ప్రముఖ కవి
శ్రీ పోటు రంగారావు, సిపిఐ(యం-యల్-మాస్‌లైన్) రాష్ట్ర కార్యదర్శి
శ్రీ నున్నా నాగేశ్వరరావు, సిపిఐయం ఖమ్మం జిల్లా కార్యదర్శి
శ్రీ పి. మధు, సిపిఐ(యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్రనేత
ఆత్మీయ అతిథులు :
శ్రీ కపిల రాంకుమార్, సాహితీ స్రవంతి మాజీ జిల్లా అధ్యక్షులు
శ్రీ లెనిన్ శ్రీనివాస్, వికాస వేదిక, ఖమ్మం జిల్లా కార్యదర్శి
శ్రీ స్వర్ణ సుబ్బారావు, ఆమ్ ఆద్మీ పార్టీ
అందరూ దీనే ఆహ్వానంగా భావించి కార్యక్రమంకు హాజరై, అమూల్యమైన తమ సమయం 2 గం॥లు, కేటాయించి సామాజిక కృషిలో భాగస్వామ్యం కావాల్సిందిగా మనసారా ఆహ్వానం పలుకుతున్నాను.
మీ.. ఎస్. తిర్మల్
రచయిత, సీనియర్ జర్నలిస్టు, సామాజిక కార్యకర్త,
సెల్ - 9441864514, 7207864514.
E-Mail : thirmal.1960@gmail.com

# రాజంపేటలో కల్తీ డీజిల్ విక్రయాలు..



రాజంపేట నవంబర్ 10: రాజంపేట మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్‌లో కల్తీ డీజిల్ విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాహనదారులు ఈ రోజు ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి మండలంలోని లింగాయపల్లి గ్రామానికి చెందిన ఓ ఆటో యజమాని రాజంపేట మండల కేంద్రంలోని ఇంకాసేపటికి ఆటో మొరాయించడంతో డిజిల్‌లో పొరపాటు జరిగిందని గ్రహించి పెట్రోల్ పంపు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఏదైనా ఉంటే ఉదయం తమ యాజమాని వస్తారనీ, అప్పుడు అడగాలని సిబ్బంది తెలపగా ఈ రోజు ఉదయం ఆటో యజమానితో పాటు పలు ట్రాక్టర్ల యజమానులు పంపు వద్దకు చేరుకొని పంపు యజమాని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కల్తీ డీజిల్ అమ్మడం వల్ల తమ ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఇంజన్లు దెబ్బతింటాయని వాహనదారులు ఆందోళన చేశారు. రెండు మూడుసార్లు బాటిల్ ద్వారా డీజిల్ తనిఖీచేసిన అదే తీరు రావడంతో వాహనదారులు అవాక్కయ్యారు. కామారెడ్డి నుండి ఆటో మెకానిక్ తీసుకువచ్చి తనిఖీ చేయగా కల్తీ డీజిల్ వల్లనే ఆటో మొరాయిస్తుందని తెలపడంతో సదరు యజమాని ఆటో రిపేరుకు డబ్బులు తానే భరిస్తానని ఒప్పుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

# మెల్‌బోర్న్‌లో భారత్ - ఆస్ట్రేలియా సీఈసీపీ చర్చల పురోగతిని సమీక్షించేందుకు ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించిన వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, నవంబర్ 10:కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ 2025 నవంబర్ 8న ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో పర్యటించారు. ఆస్ట్రేలియా వాణిజ్య - పర్యాటక శాఖ మంత్రి సెనేటర్ డాన్ ఫారెల్, నైపుణ్యాలు- శిక్షణ శాఖ మంత్రి ఆండ్రూ గైల్స్‌లతో ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. భారత్-ఆస్ట్రేలియా ఆర్థిక భాగస్వామ్య పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవటంపై ఈ నిర్మాణాత్మక చర్చలు దృష్టి సారించాయి. ప్రతిష్ఠాత్మకమైన, సమతుల్యమైన భారత్-ఆస్ట్రేలియా సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సీఈసీపీ) ద్వారా కూడా ఈ లక్ష్యాన్ని సాధించటంపై చర్చించారు.

ఈ సమావేశంలో మంత్రులు సీఈసీపీకు సంబంధించిన చర్చల్లో పురోగతిని సమీక్షించారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక భాగస్వామ్యాలను పెంచేందుకు గల మార్గాల గురించి చర్చించారు. వస్తు సేవల వాణిజ్యం, పెట్టుబడితో పాటు పరస్పర ప్రయోజనకరమైన సహకారం వంటి విస్తృత శ్రేణి అంశాలపై ఈ చర్చలు దృష్టి సారించాయి.

2024?25 ఆర్థిక సంవత్సరంలో భారత్- ఆస్ట్రేలియా మధ్య వాణిజ్యం దాదాపు 24.1 బిలియన్ డాలర్లుగా ఉంది. భారతదేశ ఎగుమతులు 2023-24లో 14% , 2024-25లో 8% వృద్ధిని నమోదు చేశాయి.

డిసెంబర్ 2022లో అమల్లోకి వచ్చిన భారత్-ఆస్ట్రేలియా ఆర్థిక సహకార, వాణిజ్య ఒప్పందం (ఈసీటీఏ) ఆధారంగా సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన సీఈసీ ఏపై త్వరగా నిర్ణయం తీసుకునేందుకు నిర్మాణాత్మకంగా కృషి చేసే విషయంలో నిబద్ధతతో ఉన్నట్లు ఇరు పక్షాలు ప్రకటించాయి. మంత్రి ఫారెల్, గైల్స్‌లతో కలిసి శ్రీ పీయూష్ గోయల్ భారతీయ వ్యాపార ప్రతినిధులతో చర్చించారు. బలమైన వాణిజ్య భాగస్వామ్యాల కోసం అవకాశాలపై దృష్టి సారించిన ఈ చర్చలు.. ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రవాస భారతీయుల పాత్రను తెలియజేశాయి.

# శ్రీశైలంలో భక్తుల కిటకిట..

## -ఘనంగా కార్తీక మహోత్సవాలు
## -వేకువ జాము నుంచే దర్శనం ప్రారంభం..

నంద్యాల. నవంబర్ 10:నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో



కార్తీక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీకమాసంలో మూడవ సోమవారము భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నా నాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు. కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోందని నిర్వాహకులు తెలుపుతున్నారు.

భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకనేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగిందని శ్రీశైలం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత: కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామన 4.30 గంట ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దర్శనాలను కొనసాగించడం జరుగుతోందన్నారు.. అదేవిధంగా తిరిగి సాయంత్రం 5.30గంటల నుంచి దర్శనాలు కొనసాగుతాయన్నారు. అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు కార్తీకమాసములో మొత్తం 16 రోజులు స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడిందన్నారు. ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినదన్నారు.

..భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయన్నారు. దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారన్నారు.

కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు ఉదయం నుంచే భక్తులకు వేడిపాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. భక్తులకు అల్పాహారంగా పులిహోర, పెరుగన్నం కట్టుపొంగలి, మంచినీరు మరియు బిస్కెట్లు అందజేయబడుతున్నాయన్నారు.

. భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధం మండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

భక్తులకు అన్నప్రసాదవి తరణబవనములో ఉదయం 10.30 గంటల నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయన్నారు . అలాగే సాయంత్రం 6.39 గంటల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుందన్నారు. కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయన్నారు. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజే యబడుతున్నా యన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఈవో తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో జిమ్ ప్రారంభం

## -పూర్వ విద్యార్థుల సహకారంతో

పాల్వంచ, ఆంధ్రప్రభ : పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన జిమ్ ను రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థి సంఘం కీలకంగా పనిచేస్తోందన్నారు. చదువుకున్న కళాశాల రుణం తీర్చుకొనేందుకు చేస్తున్న కృషిని ప్రశ్నించారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ పాల్వంచ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ రావడానికి పూర్వ విద్యార్థుల కృషి మరువలేమన్నారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలాలకు ధీటుగా అత్యధిక అడ్మిషన్లు చేసి ఆదర్శంగా నిలిపామని పద్మ తెలిపారు. కళాశాలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి పూర్వ విద్యార్థులు అండగా నిలవాలని కోరారు.

### విద్యార్థులకు వ్యాయామం అవసరం: రమేష్

పాల్వంచ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పసునూరి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు వ్యాయామం అవసరమన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఎక్కువ మంది నిరుపేద విద్యార్థులు ఉన్నారని, వారు బయటకు వెళ్లి జిమ్ లో చేరాలంటే ఇబ్బంది పడుతున్నారు. అందుకే పూర్వ విద్యార్థులు లక్ష రూపాయల విరాళాలు సేకరించి విద్యార్థులకు కళాశాలలోనే జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

చదుకున్న కళాశాల అభివృద్ధికి తమవంతు సహాయం చేస్తున్నామన్నారు. గతంలో రూ. 2.50 లక్షలతో స్కూటర్ స్టాండ్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అలాగే కళాశాలకు రూ. 1.80 లక్షలతో కుర్చీలు అందజేయడం జరిగిందన్నారు. అడగ్గానే సహాయ సహకారాన్ని అందించిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు ఎర్రపాటి కృష్ణ, వెంకట్, నాగేశ్వరరావు, కుర్మా విజయ రావు, కోటగిరి రాంబాబు, కృష్ణా, నర్సింహా రావు, మాధవి, పావని, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# దేవభూమి ఉత్తరాఖండ్ భారతదేశ ఆధ్యాత్మిక జీవనానికి గుండె చప్పుడు: ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 10:ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ రజతోత్సవాన్ని పురస్కరించుకొని డెహ్రాడూన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఆయన రూ. 8,140 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని.. దేవభూమి ఉత్తరాఖండ్ ప్రజలకు శుభాకాంక్షలు, హృదయపూర్వక వందనాలు తెలియజేశారు.

అంకితభావంతో కూడిన సుదీర్ఘ పోరాట ఫలితమే నవంబర్ 9 అన్న ప్రధాని.. ఈ రోజు మనందరిలో ప్రగాఢమైన ఉత్తేజాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని దైవసమానులైన ప్రజలు చాలా కాలంగా ఒక కలను కన్నారని.. అది 25 సంవత్సరాల కిందట శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి ప్రభుత్వం హయాంలో నెరవేరిందని అన్నారు. గత 25 ఏళ్ల ప్రయాణాన్ని ప్రస్తావించిన ఆయన.. ఉత్తరాఖండ్ నేడు అధిరోహించిన పురోగతి శిఖరాలను చూస్తుంటే ఒకప్పుడు ఈ అందమైన రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాడిన ప్రతి వ్యక్తీ సంతోషించడం సహజమని అభిప్రాయపడ్డారు. పర్వతాలను ప్రేమించేవారు, ఉత్తరాఖండ్ సంస్కృతి- దాని సహజ సౌందర్యాన్ని ఆదరించే వారు, దేవభూమి ప్రజలపై అభిమానం ఉన్నవారు నేడు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర భాజపా ప్రభుత్వాలు ఉత్తరాఖండ్ సామర్థ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చే విషయంలో నిబద్ధతతో ఉన్నాయని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు. ఉత్తరాఖండ్ రజతోత్సవం సందర్భంగా అందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆయన నివాళులు అర్పించారు. ఆనాటి ఉద్యమకారులందరికీ వందనం చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తరాఖండ్‌తో ఉన్న లోతైన భావోద్వేగ అనుబంధం గురించి మాట్లాడిన ప్రధానమంత్రి.. ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక యాత్రలు చేపట్టినప్పుడు... పర్వతాలలో నివసించే సోదరీసోదరుల కష్టాలు, శ్రమ, సంకల్పం ఎల్లప్పుడూ ప్రేరణ నిస్తున్నాయన్నారు. ఉత్తరాఖండ్‌లో గడిపిన రోజులు రాష్ట్ర అపారమైన సామర్థ్యం గురించి ప్రత్యక్ష అనుభవాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ బలమైన నమ్మకమే కేదార్ బాబాను సందర్శించిన తర్వాత ఈ దశాబ్దం ఉత్తరాఖండ్‌దే అని ప్రకటించేలా ప్రేరణనిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రం 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్న ఆయన.. "ఇది నిజంగా ఉత్తరాఖండ్ ఉన్నతి, పురోగతిని నిర్వచించే యుగం'' అని వ్యాఖ్యానించారు.

25 సంవత్సరాల కిందట ఉత్తరాఖండ్ కొత్తగా ఏర్పడినప్పుడు చాలా సవాళ్లు ఎదురయ్యాయని గుర్తుచేసిన శ్రీ నరేంద్ర మోదీ.. ఆ కాలంలో వనరులు పరిమితంగా ఉండేవని, రాష్ట్ర బడ్జెట్ తక్కువగా ఉండేదన్నారు. అప్పుడు ఆదాయ మార్గాలు అరుదుగా ఉండేవని.. చాలా అవసరాలు కేంద్ర సహాయం ద్వారానే తీరేవని పేర్కొన్నారు. అయితే ఈ పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి రాకముందు రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అద్భుతమైన ప్రదర్శనను వీక్షించారు. ఇది గత 25 ఏళ్లలో ఉత్తరాఖండ్ చేసిన ప్రయాణాన్ని తెలియజేస్తోందనీ, మౌలిక సదుపాయాలు, విద్య, పరిశ్రమలు, పర్యాటకం, ఆరోగ్యం, విద్యుత్, గ్రామీణాభివృద్ధి వంటి రంగాలలో విజయ గాథలు నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ప్రధాని అన్నారు. 25 సంవత్సరాల కిందట ఉత్తరాఖండ్ బడ్జెట్ కేవలం రూ. 4,000 కోట్లుగా ఉండేదని.. అది ఇప్పుడు రూ. 1 లక్ష కోట్లను దాటిందని ఆయన తెలిపారు. ఈ కాలంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగిందని, రోడ్ల పొడవు రెట్టింపు అయిందని పేర్కొన్నారు. గతంలో ఆరు నెలలకు కేవలం 4,000 మంది మాత్రమే విమాన ప్రయాణికులు ఇక్కడికి వచ్చేవారని.. ప్రస్తుతం ఒక్క రోజులోనే 4,000 మందికి పైగా ప్రయాణికులు విమానంలో ఇక్కడికి వస్తున్నారని అన్నారు.

గత 25 సంవత్సరాలలో ఉత్తరాఖండ్‌లో ఇంజినీరింగ్ కళాశాలల సంఖ్య పది రెట్లు పెరిగిందని శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. గతంలో ఒక్క మెడికల్ కళాశాల మాత్రమే ఉండేదన్న ఆయన.. నేడు పది మెడికల్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. 25 సంవత్సరాల కిందట టీకాలు అందే జనాభా 25 శాతం కంటే తక్కువగా ఉండేదని.. కానీ ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని దాదాపు ప్రతి గ్రామానికి టీకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జీవితంలోని అన్ని కోణాల్లోనూ ఉత్తరాఖండ్ గణనీయమైన ప్రగతిని సాధించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణం అద్భుతంగా ఉందన్న ఆయన.. ఈ పరివర్తనకు సమ్మిళిత వృద్ధి విధానంతో పాటు ఉత్తరాఖండ్ లోని ప్రతి ఒక్కరి సామూహిక సంకల్పం కారణమని వ్యాఖ్యానించారు. గతంలో పర్వతవాలు అభివృద్ధి మార్గానికి అడ్డు తగిలేవని, కానీ ఇప్పుడు కొత్త మార్గాలు తెరచుకోవడం ప్రారంభమైందని ఆయన అన్నారు.

ఉత్తరాఖండ్‌లోని యువత, వ్యవస్థాపకులతో ఇంతకుముందు చేపట్టిన సంభాషణ గురించి ప్రధాని మాట్లాడారు. వారు రాష్ట్ర వృద్ధి పట్ల అత్యంత ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. నేడు ఉత్తరాఖండ్ ప్రజల మనోభావాలను "2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరినప్పుడు.. నా ఉత్తరాఖండ్, నా దేవభూమి పూర్తిగా సిద్ధంగా ఉంటుంది" అని గఢ్వాలీ భాషలో చెప్పారు.

ఉత్తరాఖండ్ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఇవాళ అనేక ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసినట్లు తెలిపిన ప్రధానమంత్రి.. విద్య, ఆరోగ్యం, పర్యాటకం, క్రీడలకు సంబంధించిన ఈ ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు. డెహ్రాడూన్, హల్ద్వానీ ప్రాంతాలలో తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో జమ్రానీ, సోంగ్ నీటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ పథకాలపై రూ. 8,000 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు తెలిపిన ప్రధాని.. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు.

ఆపిల్, కివి సాగుచేసే రైతులకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం డిజిటల్ కరెన్సీ రూపంలో రాయితీల బదిలీని ప్రారంభించిందని శ్రీ మోదీ పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ సహాయం అసలైన లబ్ధిదారులకు మాత్రమే చేరేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షించడం ఇకపై సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, 'ఆర్‌బీఐ' సహా ఇతర భాగస్వామ్య సంస్థలను ప్రధానమంత్రి అభినందించారు.

"ఉత్తరాఖండ్ రాష్ట్రం భారత ఆధ్యాత్మిక జీవనాడి" అని అభివర్ణిస్తూ- 'గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్, జగేశ్వర్, ఆది కైలాస్' వంటివి మన భక్తివిశ్వాసాలకు ప్రతీకలైన పవిత్ర తీర్థయాత్రా ప్రదేశాలని శ్రీ మోదీ సందర్భంగా పేర్కొన్నారు. ఏటా లక్షలాదిగా భక్తులు ఈ పుణ్యక్షేత్రాలకు యాత్రగా వస్తుంటారని, ఇవి భక్తి మార్గానికి బాటలు వేయడమేగాక ఉత్తరాఖండ్ ఆర్థిక వ్యవస్థలో నవ్యోత్తేజం నింపుతాయని పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్ అభివృద్ధితో అనుసంధానం ఎంతగానో ముడిపడి ఉందంటూ, రాష్ట్రంలో ప్రస్తుతం2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగమనంలో ఉన్నాయని ప్రధానమంత్రి చెప్పారు. రిషికేశ్-కర్ణప్రయాగ్ రైలు మార్గం పనులు సాగుతుండగా, ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్ వే దాదాపు పూర్తి కావస్తున్నదని తెలిపారు. అలాగే గౌరీకుండ్-కేదార్‌నాథ్, గోవింద్ ఘాట్-హేమకుండ్ సాహిబ్ రోప్‌వే పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టులతో ఉత్తరాఖండ్‌లో ప్రగతి వేగం పుంజుకుంటోందని శ్రీ మోదీ అన్నారు.

గడచిన పాతికేళ్లలో ఉత్తరాఖండ్ సుదీర్ఘ ప్రగతి ప్రయాణం చేసిందని ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రాబోయే 25 ఏళ్లలో ఎంత ఎత్తులో ఉండాలో ఒకసారి అంచనా వేద్దామా? అని ఆయన ప్రేక్షకులనుద్దేశించి ప్రశ్నించారు. "మనసుంటే మార్గం ఉంటుంది" అనే సామెతను ఉటంకిస్తూ- మన లక్ష్యాలేమిటో మొదట గ్రహిస్తే, వాటిని సాధించే ప్రణాళిక సత్వరం రూపొందగలదని ఆయన వ్యాఖ్యానించారు. కాబట్టి, భవిష్యత్ లక్ష్యాలపై చర్చలకు శ్రీకారం చుట్టడానికి నవంబరు 9ని మించిన మంచి రోజు మరొకటి ఉండదన్నారు.

ఉత్తరాఖండ్ వాస్తవ ప్రతిష్ఠ దాని ఆధ్యాత్మిక బలంలోనే ఉందని శ్రీ మోదీ పునరుద్ఘాటించారు. ఆ దిశగా భవిష్యత్తులో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తే ఈ రాష్ట్రం "ప్రపంచ ఆధ్యాత్మిక రాజధాని"గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోగలదని శ్రీ మోదీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాఖండ్‌లోని ఆలయాలు, ఆశ్రమాలు, ధ్యాన-యోగా కేంద్రాలను ప్రపంచ నెట్‌వర్కుతో అనుసంధానం చేయవచ్చునని ఆయన స్పష్టం చేశారు.

ఆరోగ్య శ్రేయస్సును ఆకాంక్షిస్తూ దేశవిదేశాల ప్రజలు ఉత్తరాఖండ్‌కు వస్తుండటంతో ఇక్కడి వన మూలికలు, ఆయుర్వేద ఔషధాలకు డిమాండ్ వేగంగా విస్తరిస్తున్నదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. గడచిన పాతికేళ్లుగా సుగంధ మొక్కలు, ఆయుర్వేద మూలికలు, యోగా, ఆరోగ్య శ్రేయో పర్యాటకంలో అద్భుత ప్రగతి సాధించిందని ఆయన అన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో యోగా, ఆయుర్వేద కేంద్రాలు, ప్రకృతి వైద్య సంస్థల సంపూర్ణ ప్యాకేజీ సౌలభ్యం ఉండాలని ప్రతిపాదిస్తూ- తద్వారా విదేశీ పర్యాటకులను మరింతగా ఆకట్టుకునే వీలుందని ఆయన సలహా ఇచ్చారు.

'సాధికార గ్రామాల కార్యక్రమం' కింద దేశ సరిహద్దుల్లోని గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ప్రధానమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తరాఖండ్ పరిధిలోని ప్రతి సాధికార గ్రామం ఒక చిన్న పర్యాటక కేంద్రంగా రూపొందడంతోపాటు ఆతిథ్య గృహాలు (హోమ్‌స్టే), స్థానిక వంటకాల సంస్కృతికి ప్రోత్సాహం లభించాలన్నది తన దృక్కోణమని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతాలను సందర్శించే పర్యాటకులు ఇక్కడి 'డబ్కే, చుడ్కానీ, రోట్-అర్సా, రస్-భాత్, ఝుంగోర్ కి ఖీర్' వంటి సంప్రదాయ వంటకాలను ఆస్వాదిస్తూ, గృహ వాతావరణాన్ని అనుభూతి చెందాలని శ్రీ మోదీ అన్నారు. ఇలాంటి ఆనందదాయక అనుభూతులు పదేపదే మదిలో మెదిలి, పర్యాటలను మళ్లీమళ్లీ ఉత్తరాఖండ్‌కు తీసుకువస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.

ఉత్తరాఖండ్‌లో నిబిడీకృత సామర్థ్యాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడండపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు 'హరేలా, ఫూల్ దేయి, భిటౌలి' వంటి పండుగ వేడుకలలో పాల్గొనేలా చేస్తే పర్యాటకులపై హృదయాలపై అవి చెరగని ముద్ర వేస్తాయన్నారు. అదే తరహాలో 'నందా దేవి మేళా, జౌల్జీవి మేళా, బాగేశ్వర్ ఉత్తరాయణి మేళా, దేవిధుర మేళా, శ్రావణి మేళా, బటర్ ఫెస్టివల్' వంటి స్థానిక ఉత్సవానం దాన్ని కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ వేడుకలన్నీ ఉత్తరాఖండ్ ఆత్మను కళ్లకు కడతాయని శ్రీ మోదీ పేర్కొన్నారు. స్థానిక పండుగలు, సంప్రదాయాలను ప్రపంచ పటంలోకి తేవడం లక్ష్యంగా "ఒక జిల్లా - ఒక పండుగ" వంటి కార్యక్రమం చేపట్టడంపై యోచించాల్సిందిగా సూచించారు.

ఉత్తరాఖండ్‌లోని పర్వతప్రాంత జిల్లాలన్నీ పండ్ల సాగుకు అనువైనవని, వాటిని ఉద్యాన పంటల కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి కోరారు. 'బ్లూబెర్రీ, కివి, మూలికా-ఔషధ మొక్కల సాగును భవిష్యత్ వ్యవసాయంగా ఆయన అభివర్ణించారు. ఆహార తయారీ, హస్తకళలు, సేంద్రియ ఉత్పత్తులు తదితర రంగాల్లో 'ఎంఎస్‌ఎంఈ'లకు సాధికారత కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉందని స్పష్టం చేశారు.

"ఉత్తరాఖండ్‌కు నిరంతర పర్యాటక ఆకర్షణ సామర్థ్యం ఉంది" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అనుసంధానం మెరుగుతో అన్ని సీజన్లలో పర్యాటక రంగాన్ని సరికొత్తగా రూపుదిద్దాలని ఇంతకు ముందు కూడా ఆయన సూచించారు. తదనుగుణంగా రాష్ట్రం ఇప్పుడు శీతాకాల పర్యాటకానికి కొత్త కోణాన్ని జోడిస్తున్నదని హర్షం వెలిబుచ్చారు. దీనికి సంబంధించి తాజా అభివృద్ధి కార్యకలాపాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు. ఆ మేరకు శీతాకాల పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదని శ్రీ మోదీ అన్నారు. పిథోర్‌గఢ్‌లో 14,000 అడుగులకు పైగా ఎత్తున మారథాన్‌ను విజయవంతంగా నిర్వహించడాన్ని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఆది కైలాస్ పరిక్రమ పరుగు దేశానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. మూడేళ్ల కిందట ఆది కైలాస్ యాత్రలో 2,000కన్నా తక్కువ మంది యాత్రికులు పాల్గొనగా, ఆ సంఖ్య ఇప్పుడు 30,000 దాటిందని సంతోషం వ్యక్తం చేశారు. శీతాకాల విపరీత వాతావరణం వల్ల కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను ఇటీవల మూసివేసే నాటికి ఈ ఏడాది మొత్తం మీద దాదాపు 17 లక్షల మంది భక్తులు దైవదర్శనం చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు. తీర్థయాత్రా ప్రాముఖ్యం, నిరంతర పర్యాటకం ఉత్తరాఖండ్ ప్రత్యేకతలని, రాష్ట్ర ప్రగతిని సమున్నత శిఖరాలకు చేర్చగల సామర్థ్యం వీటికి ఉందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. అలాగే పర్యావరణ, సాహస పర్యాటకానికి గల అవకాశాలు దేశ యువతను ఆకర్షించే వినూత్న మార్గాలని ఆయన అన్నారు.

"చలనచిత్రాలకు గమ్యస్థానంగా ఉత్తరాఖండ్ మారుతోంది. రాష్ట్ర కొత్త చలనచిత్ర విధానం చిత్రీకరణను సులభతరం చేసింది" అని ప్రధానమంత్రి అన్నారు. అలాగే వివాహ గమ్యస్థానంగా సైతం ఉత్తరాఖండ్ ప్రాచుర్యం పొందుతోందని తెలిపారు. 'వెడ్ ఇన్ ఇండియా' కార్యక్రమం కోసం పెద్ద స్థాయిలో సౌకర్యాలను ఉత్తరాఖండ్‌లో కల్పించాలని, దీనికోసం 5 నుంచి 7 ప్రధాన గమ్యస్థానాలను గుర్తించి అభివృద్ధి చేయాలని సూచించారు.

వోకల్ ఫర్ లోకల్ నినాదమే స్వావలంబనకు మార్గమంటూ.. ఆత్మనిర్భర భారత్ కోసం జాతీయ సంకల్పాన్ని శ్రీ మోదీ పునరుద్ఘాటించారు. ఈ దార్శనికతను ఉత్తరాఖండ్ ఎల్లప్పుడూ అవలంబించిందని, స్థానిక ఉత్పత్తుల పట్ల, వాటి వినియోగం పట్ల అభిమానం కలిగి ఉండటం, దైనందిన జీవితంలో వాటిని భాగం చేసుకోవడం ఈ రాష్ట్ర సంప్రదాయంలో అంతర్భాగమన్నారు. వోకల్ ఫర్ లోకల్ ప్రచారాన్ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం వేగంగా అమలు చేసిందని, ఫలితంగా రాష్ట్రంలో 15 రకాల వ్యవసాయ ఉత్పత్తులకు జీఐ ట్యాగులు లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవలే బేడు ఫలం, బద్రి ఆవు నెయ్యికి జీఐ ట్యాగు గుర్తింపు రావడం గర్వించాల్సిన అంశమన్నారు. పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రతి కుటుంబానికి బద్రి ఆవు నెయ్యి గర్వకారణమని వర్ణిస్తూ.. ఇప్పుడు గ్రామాలను దాటి మార్కెట్లకు బేడు చేరుకుంటోందన్నారు. వీటితో తయారుచేసిన ఉత్పత్తులు ఇప్పుడు జీఐ ట్యాగుని, ఉత్తరాఖండ్ ఖ్యాతి తమతో తీసుకెళ్తాయి. ఇలాంటి జీఐ ట్యాగు ఉత్పత్తులను దేశవ్యాప్తంగా అన్ని గృహాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని శ్రీ మోదీ తెలిపారు.

ఉత్తరాఖండ్ ప్రాంతీయ గుర్తింపును ఒకే వేదిక మీదకు తీసుకొచ్చిన "హౌస్ ఆఫ్ హిమాలయాస్" ఓ బ్రాండుగా ఎదుగుతోందని ప్రధానమంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ బ్రాండు ద్వారా రాష్ట్రానికి చెందిన వివిధ రకాల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ పడేందుకు వీలుగా ఒకే గుర్తింపు లభించిందని అన్నారు. ప్రస్తుతం ఈ ఉత్పత్తులు వినియోగదారులకు నేరుగా డిజిటల్ వేదికల్లో లభ్యమవుతున్నాయని, రైతులకు, చేతివృత్తుల వారికి, చిన్న వ్యాపారవేత్తలకు కొత్త మార్కెట్ అవకాశాలను అందిస్తున్నాయని వివరించారు. బ్రాండింగ్ ప్రయత్నాల్లో కొత్త శక్తి నింపాలని శ్రీ మోదీ కోరారు. ఈ బ్రాండెడ్ ఉత్పత్తుల పంపిణీ వ్యవస్థలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.

అభివృద్ధి ప్రయత్నాల్లో ఉత్తరాఖండ్ అనేక ఇబ్బందులు ఎదుర్కొందని, తమ సమర్థవంతమైన ప్రభుత్వం ఈ సవాళ్లను అధిగమించిందని, నిరంతరాయంగా పురోగతి కొనసాగుతోందని శ్రీ మోదీ తెలియజేశారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తున్న పుష్కర్ సింగ్ ధామీ ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు. మత మార్పిడి నిరోధక చట్టం, అల్లర్ల నియంత్రణ చట్టం లాంటి జాతీయ ప్రాధాన్యమున్న అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాహసోపేతమైన విధానాలను ప్రశంసించారు. భూ ఆక్రమణలు, జనాభా మార్పులకు సంబంధించిన సున్నితమైన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న దృఢమైన చర్యలను సైతం ప్రధామంత్రి గుర్తించారు. విపత్తు నిర్వహణ రంగంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం తీసుకొంటున్న వేగవంతమైన, సున్నితమైన స్పందనను, సాధ్యమైన అన్ని విధాలుగా ప్రజలకు సాయాన్ని అందించడంలో చేపడుతున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

రాష్ట్ర అవతరణ రజతోత్సవాన్ని నిర్వహించుకుంటున్న సందర్భంగా భవిష్యత్తులో నూతన అభివృద్ధి శిఖరాలకు ఉత్తరాఖండ్ చేరుకుంటుందని, తన సంస్కృతిని, గుర్తింపును గర్వంగా ముందుకు తీసుకెళుతుందని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే 25 ఏళ్ల కోసం ఉత్తరాఖండ్ అభివృద్ధికి ప్రజలు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, పురోగతి మార్గంలో దృఢ సంకల్పంతో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అడుగ డుగునా.. సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికీ ఆనందం, శ్రేయస్సు, ఉజ్వలమైన భవిష్యత్తు లభించాలని ఆకాంక్షిస్తూ.. ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) గుర్మీత్ సింగ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి శ్రీ పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి శ్రీ అజయ్ టమ్టా, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉత్తరాఖండ్ అవతరణ రజతోత్సవాల సందర్భంగా ఆ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మారక తపాలా బిళ్లను విడుదల చేశారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో రూ.8140 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. వాటిలో రూ.930 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టులను ప్రారంభించగా, రూ.7210 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు భూమి పూజ చేశారు. తాగు నీరు, నీటి పారుదల, సాంకేతిక విద్య, ఇంధనం, పట్టణాభివృద్ధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి తదితర కీలకమైన రంగాల్లో ఈ ప్రాజెక్టులున్నాయి.పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా నేరుగా 28,000 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.62 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రధానమంత్రి విడుదల చేశారు. ప్రధానమంత్రి ప్రారంభించిన వాటిలో అమృత్ పథకం ద్వారా డెహ్రాడూన్లో 23 జోన్లకు నీటి సరఫరా, పిథోర్‌గఢ్ జిల్లాలో విద్యుత్ ఉపకేంద్రం, ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు, నైనిటాల్లోని హల్ద్వానీ స్టేడియంలో ఆస్ట్రో టర్ఫ్ హాకీ మైదానం తదితరమైనవి ఉన్నాయి.

# ఉత్తరాఖండ్ రాష్ట్ర రజతోత్సవ కార్యక్రమం...

## ప్రత్యేక అంశాల్ని ప్రజలతో పంచుకున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 10:డెహ్రాడూన్ లో ఈ రోజు నిర్వహించిన ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ రజతోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు. రూ. 8,140 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవంతో పాటు శంకుస్థాపన చేశారు. అంకిత భావంతో, దీర్ఘ కాలం పోరాడిన ఫలితమే నవంబరు 9 సన్నివేశమనీ, ఈ రోజు మనందరిలోనూ ఆనందం వెల్లివిరిసేట్లు చేస్తోందనీ ప్రధానమంత్రి అన్నారు.

" అభివృద్ధి పట్ల ప్రజల్లో వ్యక్తమవుతున్న తిరుగులేని సంకల్పం డెహ్రాడూన్‌లో నిర్వహిస్తున్న ఉత్తరాఖండ్ అవతరణ రజతోత్సవ కార్యక్రమాల్లో కొత్త శక్తిని నింపింది."

"వికసిత్ భారత్‌ను సాకారం చేసే దిశగా ఉత్తరాఖండ్ తన వంతుగా శక్తిమంతమైన భాగస్వామ్యాన్ని అందిస్తోంది. రాష్ట్ర రజతోత్సవాన్ని వివరిస్తూ ఏర్పాటు చేసిన ఆకర్షణీయ ప్రదర్శనలో ఈ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని నేను స్వయంగా చూశాను."

"ఉత్తరాఖండ్ సంప్రదాయాలు, సంస్కృతితో పాటు ఈ రాష్ట్రం సాధించిన ప్రగతిని కళ్లకు కట్టిన కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించడం ఎంతో సంతోషాన్నిచ్చింది."

"ఉత్తరాఖండ్ ఏర్పాటై ప్రస్తుతం రజతోత్సవాన్ని నిర్వహించుకొంటున్న సందర్భంగా, ప్రత్యేక తపాలా బిళ్లను నేను విడుదల చేస్తున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది.. "

"ఉత్తరాఖండ్ ప్రజానీకం ఏళ్ల తరబడి కన్న కలలు, చేసిన తపస్సు ఫలితమే నవంబరు 9. రాష్ట్ర రజతోత్సవం సందర్భంగా అమరులందరికీ శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు ఉద్యమంలో కదం తొక్కిన వారికి వందనం చేస్తున్నాను"

"ఉత్తరాఖండ్ ఏర్పడి, ఇవాల్టితో 25 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి.. ఇది రాష్ట్ర పురోగతిలో చోటుచేసుకున్న మేలిమలుపన్న విశ్వాసం నాలో మరింతగా బలపడింది."

"గడిచిన సంవత్సరాల్లో, ఉత్తరాఖండ్ అభివృద్ధి ప్రస్థానం అద్భుతం. ప్రతి రంగంలోనూ ఈ రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించింది. ఈ మార్పు.. అందరినీ కలుపుకొని ముందుకు సాగే మా విధానం ఫలితమే."

"దేవభూమి ఆధ్యాత్మిక శక్తే దీని సిసలైన గుర్తింపుగా నిలుస్తోంది. ఉత్తరాఖండ్ సంకల్పం చెప్పుకొందంటే చాలు.. రాబోయే కొన్ని సంవత్సరాల్లో తనను తాను "ప్రపంచానికి ఆధ్యాత్మిక రాజధాని'' గా తీర్చిదిద్దుకోగలుగుతుంది."

"స్వయంసమృద్ధి భారత్‌ను ఆవిష్కరించాలని దేశం సంకల్పం చెప్పుకొంది.. వోకల్ ఫర్ లోకల్ మార్గంలో పయనిస్తూ ఆ గమ్యాన్ని చేరుకొంటుంది. ఉత్తరాఖండ్ మొదటి నుంచీ కూడా ఈ దృష్టికోణాన్ని అనుసరిస్తూనే ఉంది."

"ఉత్తరాఖండ్‌లో బీజేపీ డబల్ ఇంజన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి యాత్రలో ఎదురైన అనేక సవాళ్లను అధిగమించింది. ఈ వేగానికి బ్రేకు పడకుండా, తగిన జాగ్రత్తలు తీసుకున్నాం."

# కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు


## -ఈ వార్తల వేళ సీఎం సిద్ధరామయ్య కు కాంగ్రెస్ అధిష్ఠానం షాక్
## - త్వరలో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న సిద్ధరామయ్య..

బెంగళూర్ నవంబర్ 10 (ఎక్స్‌ప్రెస్ న్యూస్ );కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యంలో నవంబర్ చివరి నాటికి సీఎం మార్పు ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ వార్తల వేళ సీఎం సిద్ధరామయ్య కు కాంగ్రెస్ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. త్వరలో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న సిద్ధరామయ్య.. అక్కడ పార్టీ సీనియర్ నేతలతో భేటీ అయ్యేందుకు సమయం కోరగా అందుకు అధిష్ఠానం నిరాకరించినట్లు తెలిసింది. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధరామయ్య ఈనెల 15న ఢిల్లీకి వెళ్లనున్నారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులను కలిసేందుకు సమయం కోరగా.. కేంద్ర నాయకత్వం సమయం ఇవ్వడానికి నిరాకరించిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. భేటీ అవసరం లేదంటూ సిద్ధరామయ్యకు అధిష్ఠానం స్పష్టం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. సిద్ధరామయ్య వర్గంలోని ఎమ్మెల్యే రాఘవేంద్ర హిట్నాల్.. ఎమ్మెల్యేలు, మంత్రులకు ఢిల్లీలో విందు ఏర్పాటు చేశారు. తన సోదరుడు, కొప్పల్ ఎంపీ రాజశేఖర్ హిట్నాల్ నివాసంలో జరిగిన ఈ సమావేశం బలప్రదర్శన కోసం ఏర్పాటు చేసిందిగా ప్రచారం జరుగుతోంది. ఇక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రస్తుతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. వారం వ్యవధిలో డీకే ఢిల్లీకి వెళ్లడం ఇది రెండోసారి. 'ఓట్ చోరీ' అంశం విషయంలో ఆయన రాజధానిలో పర్యటిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇసుక ట్రాక్టర్ బోల్తా..

## ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలే..



అమరావతి, నవంబర్ 10:అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని టెలిఫోన్ బీడీ కంపెనీ సమీపంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడినట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ జి. అనిల్ రెడ్డి ఈ రోజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హాస కొత్తూర్ గ్రామంలో బస్టాండ్ వద్ద విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏకు భీమ్ గల్ వైపు నుంచి కమ్మర్ పల్లికి వస్తున్న ఇసుక ట్రాక్టర్ టీఎస్ 16 యుబి 8863 నెంబర్ గల ట్రాక్టర్ లో బ్లూ రంగు తాటిపత్రి కప్పి ఉన్న ట్రాలీని గమనించి ట్రాక్టర్ పట్ల అనుమానం రావడంతో వెంటనే వెంబడించి హాస కొత్తూరు గ్రామంలోనీ గురడికాపు స్మశాన వాటిక వద్ద ట్రాక్టర్ ను ఆపి డ్రైవర్ ను ప్రశ్నించారు. ట్రాక్టర్ డ్రైవం పల్లపు.

సాయికుమార్ వేల్పూర్ మండలం అక్లూరు గ్రామానికి చెందినవాడని, ట్రాక్టర్ యజమాని వేముల భాస్కర్ భీంగల్ కు చెందినదని తెలిసింది. తన యజమాని ఆదేశాల మేరకు భీంగల్ మండలం కుప్కాల్ గ్రామంలోని ఓర్రె నుండి ఇసుకను లోడ్ చేసుకొని కమ్మర్ పల్లికి చెందిన మాధవ్ మేస్త్రికి ఇసుకను అమ్మడానికి తీసుకు వస్తున్నట్లు పేర్కొన్నాడు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తేలడంతో హాస కొత్తూరు వీఆర్ఏ ఈ విషయాన్ని ఆర్ఐ శరత్ కు తెలియజేశాడు.

వారి ఆదేశాల మేరకు ట్రాక్టర్ ను కమ్మర్ పల్లి పోలీస్ స్టేషనకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ సాయికుమార్ట్రాక్టర్ తో తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేశాడు. మార్గ మధ్యంలో కమ్మర్ పల్లిలోని బైపాస్ టెలిఫోన్ బీడీ కంపెనీ సమీపంలో ట్రాక్టర్ ను అతి వేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాలేదు.

ఈ ఘటనలో డ్రైవర్ సాయికుమార్, ట్రాక్టర్ యజమాని వేముల భాస్కర్ లు ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే ప్రయత్నం చేసినందుకు ట్రాక్టర్ ను సీజ్ చేసి సంబంధితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ జి. అనిల్ రెడ్డి తెలిపారు.

